

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

24 సెప్టెంబర్ 2025 పేజీలు : 08


## ప్రజలకు మెరుగైన

# వైద్య సేవలు అందించండి

- కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయండి
- ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేసి పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకోండి
- కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో డయాలసిస్ యూనిట్స్ ఏర్పాటు చేయండి
- ఎంపీ వేమిరెడ్డి సహకారంతో 2.50 కోట్ల సీఎస్ఆర్ నిధులతో మైపాడు పీహెచ్‌సీ.. రూ.కోటితో ఇందుకూరుపేట పీహెచ్‌సీని అభివృద్ధి చేశాం
- కోవూరు ఆసుపత్రికి 2.85 కోట్ల, బుచ్చిరెడ్డిపాళెం ఆసుపత్రికి 3.24 కోట్లు, కొడవలూరు పీహెచ్‌సీల రీ కన్‌స్ట్రక్షన్స్ కోసం నిధులు మంజూరు చేయండి
- శాసనసభలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి
- సానుకూలంగా స్పందించిన వైద్య ఆరోగ శాఖ మంత్రి సత్యకుమార్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

కోవూరులోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ఏరియా హాస్పిటల్‌గా అప్ గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శాసనసభలో మాట్లాడుతూ.. శిథిలావస్థకు చేరిన కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రీ కన్‌స్ట్రక్షన్ చేసేందుకు 2 కోట్ల 85 లక్షలు మంజూరు చేయాలన్నారు. సంజీవిని పథకం ద్వారా రాష్టంలో ప్రతి కుటుంబానికి 25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించాలన్న లక్ష్యంతో యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలుకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న సిబ్బంది కొరతను పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శిథిలావస్థకు చేరిన గైనకాలజీ వార్డు, పురుషులు, మహిళల




వార్డుల నిర్మాణానికి సంబంధించి 3 కోట్ల 24 లక్షలు నిధులు కేటాయించాలని కోరారు. కోవూరు, బుచ్చిరెడ్డి పాళెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో డయాలసిస్ యూనిట్స్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆమె వైద్యారోగ్య శాఖా మంత్రి దృష్టికి తెచ్చారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

-మిగతా 2లో

## ప్రజా సంక్షేమమే..

# కూటమి ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి నారాయణ - కార్యకర్తలను అన్ని విధాల ఆదుకుంటాం
- ప్రజలకు.. కార్యకర్తలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్న మంత్రి



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను అన్ని విధాల ఆదుకుంటుందని.. నాయకులు కార్యకర్తలు బాధ్యతాయుతంగా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు.. నాయకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటు, కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు మంత్రి వెల్లడించారు. పార్టీ కార్యకర్తలను అన్నివిధాలా

-మిగతా 2లో

## కలెక్టర్ హిమాన్షు శూక్లాను కలిసిన

# జనసేన నాయకులు



2లో

## చంద్రబాబు మోసాలకు

# బ్రాండ్ అంబాసిడర్




వివరాలు 6లో

## రైతులు..

# నష్టపోతున్నారు

ధాన్యం కొనుగోళ్లకు చేపట్టాలి

అసెంబ్లీలో సర్వేపల్లి శాసనసభ్యులు

**సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు జిల్లాలో రైతులు సుమారు 3 లక్షల ఎకరాల్లో రెండో పంటగా వరి సాగు చేశారని, సుమారు 9 లక్షల టన్నుల దిగుబడి వచ్చిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం అసెంబ్లీ సమావేశంలో రైతాంగం సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానంగా కోవూరు, సర్వేపల్లి, కావలి నియోజకవర్గాల్లో ఈ పంట సాగు జరిగిందన్నారు. 1010 రకం ధాన్యం కొనుగోలు చేయలేమని అధికారులు తేల్చేయడంతో రైతులు కూడా ప్రత్యామ్నాయం చూసుకున్నారన్నారు. కానీ కేఎన్ఎం తదితర వెరైటీల ధాన్యం కొనుగోళ్లను ఇప్పటి వరకు ప్రారంభించ లేదన్నారు. సన్న రకమైన కేఎన్ఎం వెరైటీ ధాన్యాన్ని గత ఏడాది కూడా కొనుగోలు చేశామన్నారు. ఈ ఏడాది కొనుగోలు చేయకపోవడంతో

- 2లో

## కాంట్రాక్ట్ ఉద్యోగులను

# క్రమబద్ధీకరించాలి

- పెండింగ్‌లో ఉన్న 2 నెలల జీతాలను వెంటనే చెల్లించాలి
- శాసనమండలిలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

గుంటూరు జిల్లా తాడేపల్లిలో మంగళవారం ఏపీ శాసనమండలి సమావేశాలలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడారు. గత 20 ఏళ్లుగా చాలీచాలని జీతంతో ఉద్యోగ భద్రత లేకుండా, రెగ్యులర్ ఉద్యోగస్తులకు మించి అధిక పని భారంతో అనేక డిపార్ట్మెంట్లలో కాంట్రాక్టు ఉద్యోగులు మన రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. కాంట్రాక్టు ఉద్యోగస్తులు రెగ్యులర్ కావడానికి గత 15 సంవత్సరాల నుంచి వారు అనేక పోరాటాలు కూడా సాగించారని తెలిపారు. వారి ఆకాంక్ష మేరకు గత ప్రభుత్వంలో రాష్ట్రంలో అన్ని డిపార్ట్మెంట్లలో ఉన్న 10,117 మంది కాంట్రాక్టు ఉద్యోగులను

-మిగతా 2లో

# ప్రజా సమస్యలపై కలెక్టర్‌కు నూనె మల్లికార్జున యాదవ్ వినతి



నెల్లూరు, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్‌తోపాటు నాయకులు కలెక్టర్ హిమాన్షు శుక్లా మర్యాదపూర్వకంగా కలిసి, ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. జిల్లా అభివృద్ధి కోసం కొత్తగా బాధ్యతలు తీసుకున్న కలెక్టర్ హిమాన్షు శుక్లాను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తూ, ప్రభుత్వ అధికారులతో కలిసి ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉందని నూనె మల్లికార్జున యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గునుకుల కిషోర్, శ్రీపతి రాము, ఈగి సురేష్, ఏటూరి రవికుమార్, సుధా మాధవ్, పవన్ యాదవ్, పేనేటి శ్రీకాంత్, గుత్తి శ్రీకాంత్, వెంకట్ యాదవ్, వర్షాచలం రాజేష్, హరి, ప్రశాంత్ గౌడ్, కార్యాలయ ఇంచార్జి జమీర్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

ఆదుకుంటామని తెలిపారు. నా చుట్టూ తిరగడం వల్ల పదవులు రావని, క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులు వస్తాయన్నారు. నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని.. నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈసారి భారీ మెజారిటీతో గెలిచామని, గత ప్రభుత్వంలో ప్రజలు, కార్యకర్తలు ఇబ్బంది పడ్డారన్నారు. ఇప్పుడు ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి ప్రజలు నిరూపించుకున్నారని, ప్రజలు ఆశతో మనవైపు చూస్తున్నారని, వారి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మనం సేవలందించాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ కార్యకర్తలు



అందుబాటులో ఉండాలని మంత్రి నారాయణ ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, టీడీపీ సీనియర్ నేత విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పీటీసీ విజేత రెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

రెగ్యులర్ చేసేందుకు క్యాబినెట్ ఆమోదంతో జీవో నెంబర్ 114ను తీసుకొచ్చిందన్నారు. 114 జీవో ప్రకారం అనేక డిపార్ట్మెంట్లో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యులర్ కావడం జరిగిందని తెలిపారు. ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ తో పాటు మిగిలిన కొన్ని డిపార్ట్మెంట్లలో మొత్తంగా 7 వేల మంది ఎలక్షన్ కోడ్ రావడం, అధికారుల ఆలస్యం వలన వారందరూ నాడు సకాలంలో పర్మినెంట్ కాలేకపోయారని తెలిపారు. అయితే ఈరోజు పర్మినెంట్ కాలేకపోయిన కాంట్రాక్ట్ ఉద్యోగస్తులు అందరూ తమను రెగ్యులర్ చేయాలని రోడ్డెక్కి ఉద్యమాలు చేస్తున్నారని తెలిపారు. ఇటీవల మహిళా కాంట్రాక్ట్ ఉద్యోగస్తులందరూ తమను పర్మినెంట్ చేయాలని కోరుతూ 36 గంటల పాటు నిరాహార దీక్ష చేయడం జరిగిందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించి ప్రాసెస్ అంతా పూర్తయ్యి పెండింగ్లో ఉన్న 7 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ కు సంబంధించి 4 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగస్తులు రెగ్యులర్ కాలేకపోయారని వారందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగస్తులకు సంబంధించి గత ప్రభుత్వంలో 12 నెలల జీతం ఇచ్చేవారని కానీ ఇప్పుడు ప్రభుత్వం 12 నెలలు పని చేయించుకొని కేవలం 11 నెలలు మాత్రమే జీతాలు చెల్లిస్తుందని సభకు తెలియజేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగస్తులకు సంబంధించి గత సంవత్సరం ఒక నెల జీతం, అలాగే ఈ సంవత్సరం ఒక నెల జీతం.. పెండింగ్లో ఉందని వాటిని విడుదల చేయాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

(మొదటి పేజీ తరువాయి)

సహకారంతో వివిధ పారిశ్రామిక సంస్థల దాదాపు 5 కోట్ల సిఎస్ఆర్ నిధులతో మైపాడు, ఇందుకూరుపేట పిహెచ్‌సిల పునర్నిర్మాణం, బుచ్చిరెడ్డిపాళెం పీహెచ్‌సిలో వైద్య పరికరాలు సమకూర్చిన విషయాన్ని ఆమె సభలో ప్రస్తావించారు. కోవూరు ఆసుపత్రికి 2 కోట్ల 85 లక్షలు, బుచ్చిరెడ్డిపాళెం ఆసుపత్రికి 3 కోట్ల 24 లక్షలు, కొడవలూరు పిహెచ్‌సిల రీ కన్స్ట్రక్షన్స్ కోసం నిధులు మంజూరు చేయాలన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తిపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేసి పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

## కలెక్టర్ హిమాన్ష్ శూక్లాను కలిసిన జనసేన నాయకులు

- క్యాన్సర్ బాధిత కుటుంబాలకు మెడిసిన్ తిరిగి ఇచ్చేలా చూడండి
- కలెక్టర్‌ను కోరిన జనసేన నాయకులు కిషోర్ గునుకుల

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** క్యాన్సర్ పేషెంట్లకు గతంలో ఉచితంగా మెడిసిన్ ఇచ్చేవారని, ప్రస్తుతం ఇవ్వడం లేదని, ఈ విషయంలో స్పందించి తిరిగి క్యాన్సర్ బాధిత కుటుంబాలకు మెడిసిన్ ఇచ్చేలా చూడాలని జనసేన నాయకులు కిషోర్ గునుకుల కోరారు. మంగళవారం కలెక్టర్ హిమాన్ష్ శూక్లాను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య పరీక్షల నిమిత్తం ఖరీదైన యంత్రాలున్నప్పటికీ వాటికి అవసరమైన చిన్న చిన్న పరికరాలు అందుబాటులో లేకపోవడం వల్ల జిజిహెచ్‌లో కొన్ని పరీక్షలు నిర్వహించలేకున్నారని, దీనిని గమనించాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్ తాగునీటి వసతి అందుబాటులో లేదని, లయన్స్ క్లబ్‌వారు రూ.2 లక్షలతో ప్లాంట్ పెట్టినప్పటికీ నిర్వహణ వ్యయం లోపంతో పేషెంట్లకు తాగునీరు అందుబాటులో లేదని, సవరించాలని కోరారు. ఎయిడ్స్ బాధిత పిల్లలకు హెవీ డోసేజ్ డ్రగ్స్ ఇవ్వడం వల్ల పేద పిల్లలకి పౌష్టికాహారం సరిపోవడం లేదని, కొన్ని సేవా సంస్థలు అందిస్తున్నార న్నారు. అది ప్రభుత్వం తరఫున సివిల్ సప్లైస్‌తో చూడాలన్నారు. ఈ సమస్యలను నిశితంగా పరిశీలించి వైద్య శాఖతో జరుగు సమావేశంలో చర్చించి సత్వరమే వీటి పరిష్కారం మార్గాలను చూపుతానని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సీనియర్ నాయకులు మల్లికార్జున్ యాదవ్, కార్యాలయం ఇన్చార్జి జమీర్, రూరల్ నాయకుడు శ్రీపతి రాము, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ ఈగి సురేష్, జనసేన నాయకులు బెల్లపు సుధామాదవ్, ఏటూరి రవికుమార్, గుత్తి శ్రీకాంత్, పెనేటి శ్రీకాంత్, హరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు నష్టపోతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రమంతా మొదటి పంట సీజన్ అయితే మాకు మాత్రం రెండో పంట 2017-18లో 49 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. 2019-20లో 1.22 లక్షల టన్నుల ధాన్యాన్ని రెండో పంట సీజన్‌లో ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. మా జిల్లాలో నీరు అందుబాటులో ఉన్నప్పుడే రైతులు రెండో పంట పెడతారని, సోమశిల, కండలేరు జలాశయాల్లో నీరు పుష్కలంగా అందుబాటులో ఉండటంతోనే రైతులు రెండో పంట పండించుకున్నారు. ఒక్కో క్వింటాలుకు కనీస మద్దతు ధర కంటే నాలుగైదు వందలకు తగ్గించి దళారులు కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులు పుట్టి (860 కిలోలు)కి నాలుగైదు వేల రూపాయలు నష్టపోతున్నారని తెలిపారు. ఎకరాకు నాలుగు పుట్ల చొప్పున రైతులకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు నష్టం వస్తోందన్నారు. సన్న రకమైన కేఎన్ఎం ధాన్యాన్ని మధ్యాహ్న భోజన పథకం కోసమైనా రైతుల నుంచి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరుతున్నామన్నారు. ఇది చాలా ముఖ్యంగా విషయం పరిగణించి రెండు, మూడు రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కూటమి పాలనలో వైద్య శాఖకు కొత్త ఊపిరి వచ్చిందన్నారు. పేదలకు సంజీవనిలా డయాలసిస్ సెంటర్లు ఉపయోగపడుతున్నాయన్నారు. ముత్తుకూరు పీహెచ్‌సీని సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

వైద్య కళాశాలల విషయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇచ్చిన అద్భుతమైన సమాధానం విన్న తర్వాత వైసీపీ నేతలు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. మంత్రి మాట్లాడిన పాయింట్లకు వైసీపీ 11 మంది సభ్యుల్లో ఒకరైన సమాధానం చెప్పగలరా.. అని నిలదీశారు. వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. వ్యవసాయ శాఖ నుంచి మొదలు పెడితే ఇరిగేషన్, ఆర్అండ్‌బీతో హెల్త్ తదితర శాఖలన్నింటిని మూసేశారన్నారు. నెల్లూరులో అపోలో, కిమ్స్ ముఖ్యమైన ఆస్పత్రులు.. 2014-19లో ఆ ఆస్పత్రుల యాజమాన్యాలు ఆరోగ్యశ్రీ పథకాన్ని అడిగి తీసుకున్నాయని, సీఎంగా జగన్ రెడ్డి వచ్చాక.. ఆయన పాలనలో ఆరోగ్యశ్రీ తమకొద్దు బాబోయ్ అంటూ వదిలేసుకున్నారన్నారు. అప్పట్లో ప్రభుత్వం నుంచి రీయింబర్స్‌మెంటు బకాయిలు పేరుకుపోవడంతో ఆ పరిస్థితి నెలకొందన్నారు. వైసీపీ పాలనలో వైద్యశాఖ పనితీరుకు ఇదే నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వందలాది మందికి సాయం చేయగలుగుతున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో పదిహేను నెలల పాలనలో ప్రతి నియోజకవర్గంలో కోట్ల రూపాయల సాయాన్ని బాధితులు అందుకున్నారన్నారు. మా నియోజకవర్గం సర్వేపల్లిలోనూ 370 మందికి పైగా బాధితులకు రూ.4 కోట్ల వరకు సాయం అందించగలిగానన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో సీఎంఆర్ఎఫ్ ఊసే లేదని, ఎమ్మెల్యేలు, మంత్రులు అప్పటి సీఎం కార్యాలయ గడిపే తొక్కే పరిస్థితే లేదని, అదొక నియంత పాలన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా సర్వేపల్లి నియోజకవర్గానికి ఒక డయాలసిస్ సెంటర్ కావాలని కోరిన వెంటనే మంత్రి సత్యకుమార్ యాదవ్ మంజూరు చేశారన్నారు. పొదలకూరులో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటరును ఏడు మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు.

ముత్తుకూరు మండలంలో కృష్ణపట్నం పోర్టు, పామాయిల్ ఫ్యాక్టరీలు, ఏపీ జెన్ కో, సీల్, పెన్నా సిమెంట్ తదితర కంపెనీల్లో 10 వేల మంది వరకు పని చేస్తున్నారన్నారు. వీరికి వైద్యసేవలు అందించేందుకు ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

### డ్రైవర్‌గా పని చేస్తూ యజమాని వద్ద

# నగదు దొంగలించిన వ్యక్తి అరెస్టు

● 2.06 కోట్ల నగదు మూడు కార్లు స్వాధీనం ● నిందితుడికి సాయం చేసిన మరో ముగ్గురు అరెస్ట్ ● అభివృద్ధి చెందిన సాంకేతిక ఆధారంగా ఏ నేరస్తులు తప్పించుకోలేరు.. ● నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలి ఎస్పీ ● చాకచక్యంగా వ్యవహరించి ముద్దాయిలను పట్టుకున్న పోలీసులు ● కేసులో ప్రతిభ కనపర్చిన బాలాజీ నగర్, సీసీఎస్ పోలీసులకు అభినందనలు, రివార్డులు





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** డ్రైవర్‌గా పని చేస్తూ యజమాని వద్ద అధిక మొత్తంలో నగదును దొంగలించిన ముద్దాయిని అతనకు సహకరించిన మరో ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు నెల్లూరు టౌన్, రూరల్ డీఎస్పీ తెలియజేశారు. మంగళవారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివరాలు వెల్లడిస్తూ.. గత 16వ తేదీ తమ దగ్గర నాలుగు సంవత్సరాలగా నమ్మకంగా డ్రైవర్ విధులు నిర్వహిస్తూన మహేష్ నాయక్ (30) హెల్లారే గ్రామం, మైసూర్‌కు చెందిన వ్యక్తి 2.10 కోట్లు నగదు దొంగలించారని కలికి కోదండరామిరెడ్డి బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసును నమోదు చేసుకున్న బాలాజీ నగర్ సిఐ కే.సాంబశివరావు. కేసు దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ అజితా వెజండ్ల ఆదేశాల మేరకు టౌన్ డీఎస్పీ సింధు ప్రియా, రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు పర్యవేక్షణలో బాలాజీ నగర్ సిఐ, సీసీఎస్ సిఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలు ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానంతో నగదు దొంగలకు వెళ్లిన నిందితుడిని అతనికి సహాయపడిన నిందితుడు తండ్రి సోమ నాయక్ (60)ను కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు జిల్లా, నంజంగూడా నందు అరెస్టు చేసి అతని వద్దనుండి 1,96,29000/- రూపాయల నగదును, కేఏ.18.ఎన్.3994 నెంబర్ గల షిఫ్ట్ కారు స్వాధీన పర్చుకున్నారు. అదేవిధంగా 18-09-2025న ముద్దాయి మహేష్ పారి పోవుటకు సహకరించిన అతని స్నేహితులు సన్నానాయక రమేష్ (27) నంజంగూడా, మైసూరు, బసవరాజ్ భరత్(29) హెర్సాగుట్ట, బెంగళూరు లను అరెస్టు చేసి వారి వద్ద నుండి పది లక్షల నగదు, రెండు కార్లను స్వాధీనం చేసుకొని ముద్దాయిలను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు వారు వివరించారు. కేసును ఛేదించడానికి ఎంతో ప్రతిష్ఠాత్మంగా తీసుకొని రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి చాకచక్యంగా ముద్దాయిలను అరెస్టు చేసి ప్రతిభ కనబరిచిన టౌన్, రూరల్ డీఎస్పీలను అదేవిధంగా సిఐ బాలాజీ నగర్, సీసీఎస్ సీఐ, ఎస్ఐలు పి.విజయ్ శ్రీనివాస్, విశ్వనాథరెడ్డి, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## నిధులు మంజూరు చేసి కాలువల మరమ్మత్తులు చేపట్టాలి : ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇరిగేషన్ కాలువలు సక్రమంగా లేక కావలి నియోజకవర్గ రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఓఅండ్ఎం నిధులు మంజూరు చేసి కాలువల మరమ్మత్తులు చేపట్టాలని కావలి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి అసెంబ్లీలో తెలిపారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాలను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రైతులు ఎండలో ఎండుతూ, వర్షంలో తడుస్తూ, చలిలో వణుకుతూ పంట పండిస్తున్నారని తెలిపారు. రాక్షస పాలన ముగిసిన తర్వాత రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి, డ్యాములు నిండిపోయినా, కావలి నియోజకవర్గంలో రైతులు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కావలి నియోజకవర్గంలో 93 చెరువులు ఉన్నప్పటికీ, వాటి మరమ్మతులకు అవసరమైన ఓఅండ్ఎం నిధులు ఇప్పటివరకు కేటాయించలేదన్నారు. 67.93 కిలోమీటర్ల పొడవైన కావలి కాలువకు కూడా గత కొన్ని ఏళ్లుగా సంరక్షణ నిధులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులకు చిన్న బ్రీచ్‌లు వచ్చినా మరమ్మతులు చేయకపోవడంతో నీరు సముద్రంలో కలిసిపోతుందని, రైతులు పంటలు వేసుకోవడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. రాబోయే రబీ సీజన్‌లో పంటల సాగు ప్రమాదంలో పడకముందే, కావలి నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకోవడానికి తక్షణం ఓఅండ్ఎం నిధులు మంజూరు చేయాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం పంపిణీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల పరిధిలోని సౌత్ మోపూర్ గ్రామం నందు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి భీమా యోజన, అటల్ బీమా యోజన పథకాల కు సంబంధించి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం 436 చెల్లించి పథకం లబ్ధిదారులుగా ఉన్న బండ్ల ఉమామహేశ్వరి ఇటీవల కాలంలో మరణించినందువలన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి సంబంధించి వారి కుమారుడికి బండ్ల భవేష్‌కి కెనరా బ్యాంక్ కార్యాలయం నందు బ్యాంకు మేనేజర్ శివకుమార్ 2లక్షల రూపాయలు అందించడం జరిగింది. అనంతరం కెనరాబ్యాంక్ మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న సురక్ష బీమా యోజన పథకం ఏడాదికి 20 రూపాయలు, జీవన్ జ్యోతి భీమా యోజన పథకానికి 436 రూపాయలు ఏడాదికి చెల్లిస్తే సహజ మరణానికి రెండు లక్షల రూపాయలు పొందవచ్చును తెలిపారు. అలాగే ఇప్పటి వరకు గృహ నిర్మాణాలు, వాహనాలు, ఉన్నత విద్య, విదేశ విద్య కోసం రుణాలు పొందవచ్చునని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్లు మౌనిక, రాజశేఖర్, మురళీకృష్ణ, క్యాషియర్ వేణు, బ్యాంకు అటెండర్ మస్తానయ్య, పొదుపు సంఘ బంధం వివేఓ షైక్ మీరమ్మ ఇతర బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సజ్జాపురం, వెల్లంటి గ్రామాలలో పొలం పిలుస్తుంది



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలోని సజ్జాపురం, వెల్లంటి గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.శ్రీదేవి, మండల వ్యవసాయ అధికారి ఎస్‌వి నాగమోహన్, పాల్గొన్నారు. అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు బి.శ్రీదేవి మాట్లాడుతూ.. యూరియా అధిక మోతాదులో వాడటం వలన కలిగే అనర్థాలు గురించి వివరించారు. అలాగే మండల వ్యవసాయ అధికారి ఎస్‌వి నాగమోహన్ మాట్లాడుతూ.. ఎకరాకి 100 కేజీలు నత్రజని మాత్రమే వాడవలనని ఈ నత్రజని రెండున్నర బస్తా యూరియాలో ఉంటుందని కావున ప్రతి రైతు ఎకరాకి మూడు బస్తాల కంటే ఎక్కువ వేయరాదని అంతకన్నా ఎక్కువ వేసిన ఉపయోగం ఉండదని చీడపీడల ఆశించి పురుగు మందులు ఖర్చు ఎక్కువ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయం సిబ్బంది నాగేశ్వరరావు, నందిని వ్యవసాయ విస్తరణ సిబ్బంది సురేష్ కారుణ్య రైతులు పాల్గొన్నారు.

## సమ్మర్ స్టోరేజ్‌ను సీపీఎం పరిశీలన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్ట్ 31 డివిజన్ పరిధిలో ఉన్న సమ్మర్ స్టోరేజ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మరియు నెల్లూరు సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ ప్రాంతంలో సమ్మర్ స్టోరేజ్ ద్వారా వస్తున్న నీళ్లు పచ్చంగా పురుగులు, గుర్రపు డక్కతో ఎర్రగా నీళ్లు వస్తున్నాయని ప్రజలు తెలియజేశారు. అవి తాగి విష జ్వరాలు, అంటూ రాగాలు వస్తున్నాయి. అలాగే అవి తాగే దానికి పనికి రావడం లేదు కాన్ వాటర్ రోజుకి 20రూపాయలు నుండి 30 రూపాయలు ఖర్చుపెట్టి తాగవలసి వస్తుంది వాటర్ వదిలే సిబ్బంది సమ్మర్ స్టోరేజ్ నుంచి వాటర్ బాగా శుద్ధి చేసి ఇస్తున్నాము. అయితే పైపుల్లో నిలవఉన్న లీకేజీలు ద్వారా కలుషితం కావచ్చు కారణంగా నీళ్లు ఆ విధంగా వస్తున్నాయని చెప్తున్నారు.మున్సిపల్ కమిషనర్ వెంటనే అన్ని డివిజన్లో వాటర్ ట్యాంకుల్లో పరిశీలించి స్వచ్ఛమైన నీళ్లు ప్రజలకు ఇవ్వాలని అన్ని డివిజన్లో ఉన్న ట్యాంకుల్లో బ్లీచింగ్ వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ శాఖ కార్యదర్శి బి.నాగేశ్వర్ రెడ్డి, ఎస్.కె ఖలీల్,ఎం ముత్యాలు, ఎస్‌కే.రహీం, ఎస్.కె మున్వర్, ఎస్డి జబ్బర్, పెంచలయ్య, బాలు, నాగ శేషు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు ఆందోళన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది తమ జీతాలు చెల్లించాలని కోరుతూ మంగళవారం ఆరోగ్య కేంద్రం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తమకు నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. అర కొరగా చెల్లించే జీతాలు కూడా నెల నెల ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందన్నారు. దుకాణాల కెళ్ళి సరుకులు, ఇతరాలు అప్పు తెచ్చుకుందాం అన్నా వారు ఇవ్వడం లేదన్నారు. ఫలితంగా తాము ఎంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జీతాలు చెల్లించాలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మా ప్రాంతంలో బార్ వద్దు..

- పెడితే ప్రజా ఆగ్రహానికి గురవుతారు
- పుల్లారెడ్డి నగర్ వాసులు హెచ్చరిక




**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పుల్లారెడ్డి నగర్ నందు నిబంధనలకు విరుద్ధంగా కొత్తగా నిర్మిస్తున్న బార్ అండ్ రెస్టారెంట్ పై స్థానిక మహిళలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి బార్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని లేక పోతే ఉద్యమానికి సిద్ధమని డిమాండ్ చేసారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు పుల్లారెడ్డి నగర్ మహిళలతో కలసి కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ చాకలికొండ శారద పాల్గొని మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శారద, డాక్టర్ కల్పన, హరీష్ మాట్లాడు తూ.. పుల్లారెడ్డి నగర్ చాలా ప్రశాంతమైన నివాస ప్రాంతమని, ఇక్కడ సత్య నారాయణ స్వామి ఆలయంతోపాటు, పలు విద్యాసంస్థలు, బ్యాంకులు ఉన్నాయని తెలిపారు. ఇలాంట ప్రాంతంలో బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు చేస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలానే స్కూళ్లు, కాలేజీలు, దేవాలయాలు ఉన్నచోట నిబంధనలకు విరు ద్ధంగా బార్ రెస్టారెంట్‌లకు అధికారులు ఎలా పర్మిషన్ ఇస్తారని ప్రశ్నిం చారు. అలానే సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద నిత్యం పూజా కార్యక్ర మాలు జరుగుతుంటాయని ఇలాంటి నిర్మాణాల వల్ల భక్తులకు అసౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. తాము ఈ విషయంపై ఇప్పటికే ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డికి, ఆర్డీఓ వంశీకృష్ణలకు అర్జీలు సమర్పించినప్పటికీ, అధికారులు పట్టించుకోవటం లేదని బార్ నిర్మాణ పనులు కొనసాగుతున్నా యన్నారు. అలానే జిల్లా కలెక్టర్‌కు కూడా సోమవారం స్పందనా కార్యక్ర మంలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌ను ప్రశ్నించగా మేము ఎటువంటి నిర్మాణాలకు పర్మిషన్ ఇవ్వలేదని చెప్తున్నారని అక్కడ నిర్మాణం కొనసాగుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ బార్ నిర్మిస్తే మహిళలకు రక్షణ ఉండదని, పక్కనే బ్యాంకులు ఉన్నాయని అక్కడ నగదు లావాదేవీలు కూడా జరుగుతుంటాయని ఏదైనా అఘాయిత్యాలు జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఈ బార్ నిర్మాణానికి వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా అందరూ కలిసి వ్యతిరేకిస్తున్నారని ఈ మా ఉద్యమానికి ప్రజలు కూడా పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపి మాకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పద్మ, సునీత, నరసమ్మ, స్థానికులు కృష్ణారావు, సుబ్బారెడ్డి, సుధాకర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి జిల్లా ఏర్పాటు చేయండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు కొత్త జిల్లాల పేర్ల మార్పులు చేయడం సరిహద్దులు చేర్పులు మార్పులు చేయడానికి అధ్యయనం చేయడం కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించడం జరిగింది. ఇందులో భాగంగా మంత్రివర్గ ఉప సంఘం ఏమైనా సూచనలు సలహాలు ప్రజలు, ప్రజాప్రతినిధులు నుండి అర్జీ రూపంలో ఇవ్వమని కోరడం జరిగిందని మంగళవారం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వెనుకబడిన అనాదిగా నిర్లక్ష్యానికి నిరాదరణకు గురైన ఉదయగిరి ప్రాంతాన్ని జిల్లా చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని జనవిజ్ఞాన వేదిక మండల నాయకులు కోరారు. కాబట్టి ప్రభుత్వం చేపట్టిన క్రొత్త జిల్లాల పునర్వ్య వస్థీకరణలో భాగంగా నెల్లూరు, ప్రకాశం కడప లోని 21 మెట్ట మండలాలను కలిపి ఉదయగిరి జిల్లా చేయాలని తహశీల్దార్‌కి రెప్రజెంటేషన్ అందచేశారు. ఈ కార్యక్రమంలో వి.ప్రసాద్, జి.నారాయణ, ఎన్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చోళుల శిలాశాసనం గుర్తింపు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలం మునగాల వెంకటాపురం గ్రామ సమీపాన గల అటవీ ప్రాంతంలో 12వ శతాబ్దం నాటి శిలా శాసనం గుర్తించినట్టు జిల్లాకు చెందిన ప్రముఖ చరిత్రకారులు షేక్ రసూల్ అహ్మద్ తెలియ జేశారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఈ ప్రాంతంలో కేంద్ర పురావస్తు అధికారుల బృందంతో సంయుక్తంగా పర్యటించి, ఈ ప్రాం తం వెయ్యేళ్ళ క్రితం జనావాసాలతో వర్ధిల్లినట్టు ఇక్కడ అటవీ ప్రాంతంలో దొరికిన చారిత్రక అవశేషాలను బట్టి తెలుస్తోందని రసూల్ అహ్మద్ తెలియజేశారు. ఈక్రమంలో రాతి శాస నాన్ని కనుగొన్నట్టు రసూల్ అహ్మద్ తెలియజే శారు. ఈ శాసనం గ్రామానికి ఉత్తరాన గల అటవీ ప్రాంతంలోని దేవల్ల దిబ్బ సమీపంలోని శిథిలమైన శివాలయ ప్రాంతంలో శాసనాన్ని గుర్తించడం జరిగినట్టు ఈయన తెలిపారు. 4 అడుగుల పొడవు 2అడుగుల వెడల్పు గల గ్రానైట్ రాతిపై 3వైపుల చెక్కబడిన ఈ శాసనం లో పొత్తపి చోళుల పాలన కడప, చిత్తూరు, నెల్లూరు తదితర ప్రాంతాలకు విస్తరించినట్టుగా, అలాగే ఆయా ప్రాంతాలలో వివిధ ఆలయాలు నిర్మించినట్లుగా తెలుస్తోందని కేంద్ర ప్రభుత్వ పురావస్తు శాఖ చెన్నై శాసన విభాగ అధికారి డాక్టర్ ఎం.యేసుబాబు తెలిపారు. ముఖ్యంగా చోళ చక్రవర్తి అయినా వీర రాజేంద్రుని యొక్క పాలనలో, మధురాంతక పొత్తపి చోళ నల్లసిద్ధ దేవ మహారాజు యొక్క కుమారుడు సూర కుమారన్, తేవడిసారంలో (ప్రస్తుత అటవీ ప్రాంతం) ఉన్న వల్లీశ్వర ముడియదేవ (శివాల యం) ఆలయానికి సంబంధించిన భూమిలో కొంత భాగాన్ని అదే గ్రామానికి సంబంధించిన స్థానపతి కుమారునికి దానంగా ఇచ్చినట్లు తెలి యజేస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ శాసనం ద్వారా పొత్తపిచోళ రాజైన నల్లసిద్ధదేవ మహారాజు 12వ శతాబ్దానికి చెందిన చోళ చక్ర వర్తి వీర రాజేంద్రునికి సమకాలీనుడుగా గుర్తిం చడం జరిగింది. అయితే ఈ శిలాశాసనం కొంత భాగం శిథిలమవడం చేత అనేక చారి త్రక విషయాలు మరుగున పడ్డాయని యేసు బాబు తెలిపారు. ఈ శిలా శాసనం చరిత్ర పున ర్నిర్మాణానికి ఎంతో ముఖ్యమైనది గనుక, దీని భద్రపరచవలసిన బాధ్యతను గ్రామస్థులకు, పురావస్తు శాఖ అధికారులను కోరామని రసూల్ అహ్మద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పురావస్తు బృందంతో పాటు స్థానిక ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు కార్తీక్ రెడ్డి, గ్రామానికి చెందిన పెంచలయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 29వ డివిజన్‌లో పర్యటించిన కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 29వ డివిజన్ మహాత్మా గాంధీ నగర్ ప్రాంతంలో మంగళవారం పర్యటించారు. డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ ఆశించిన స్థాయిలో లేదని కమిషనర్ శానిటేషన్ విభాగం సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికుల బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలను వేయకుండా, ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించేలా శానిటేషన్ విభాగం సిబ్బంది అందరూ పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. డ్రైను కాలువల ద్వారా మురుగునీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా క్రమం తప్పకుండా పూడికతీత చేపట్టాలని, కాలువలలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు వేయకుండా స్థానికులకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. డివిజన్ పరిధిలో నూతన భవనాల కొలతలను తనిఖీ చేసి అసెస్మెంట్ డిమాండ్లను పరిశీలించారు. తాగునీటి కుళాయిల ద్వారా స్వచ్ఛమైన నీరు సరఫరా అయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని, తాగునీటి సరఫరాను ప్రణాళిక బద్ధంగా డివిజన్ పరిధిలో నిర్వహించాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షేక్ సత్తార్, నెల్లూరు నగరపాలక సంస్థ యస్.ఈ. రామ్ మోహన్ రావు, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు ప్రజలకు నిజమైన దీపావళి కానుక

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నగరంలో స్టోన్ హౌస్ పేట, బీవీఎస్ స్కూల్ వద్ద నుండి పప్పుల వీధి వరకు బీజేపీ నాయకులు అందరూ జీఎస్టీపై అవగాహన ర్యాలీ చేశారు. మాజీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ ర్యాలీలో పాల్గొని ఒక ప్రకటన విడుదల చేశారు. 'ప్రధాని నరేంద్ర మోదీ నాయ కత్వంలో తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం విప్ల వాత్మకమైనది. నవరాత్రి పండుగ సందర్భంలో దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందించిన ఈ కానుక ప్రతి ఇంటికి ఆనందం నింపుతోంది. రెండు స్లాబ్‌ల జీఎస్టీ విధానం వల్ల సాధారణ ప్రజలకు పెద్ద ఉపశమనం కలుగుతుంది. ఇది నిజమైన దీపావళి గిఫ్ట్ అని చెప్పాలి. గత బడ్జెట్ లో 12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయిం పు ఇచ్చి మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చిన మోదీ ప్రభుత్వం, ఇప్పుడు జీఎస్టీ 2.0తో మరో గొప్ప నిర్ణయం తీసుకుంది. మధ్యతరగతి, తక్కువతరగతి, వ్యాపార వర్గాలన్నీ ఈ సంస్కరణ లతో లాభపడతాయన్నారు. ప్రధాని మోదీ 'ఆత్మ నిర్భర్ భారత్' స్వప్నాన్ని నెరవేర్చడంలో స్వదేశీ ఉత్పత్తుల వినియోగం కీలకం. ఈ పండుగ సమయంలో మనం అందరం స్వదేశీ వస్తువు లను ప్రోత్సహిస్తూ, దేశ అభివృద్ధికి తోడ్పడాలి' అని ఆయన పిలుపునిచ్చారు.మోదీ నాయకత్వం లో తీసుకున్న జీఎస్టీ రేట్ కోతలు, ప్రక్రియల సరళీకరణ ఒక చారిత్రాత్మక సంస్కరణ అని చెప్పారు. ఇది పేదలు, మధ్యతరగతి, రైతులు, ఎంఎస్ఎంఈలు, మహిళలు, యువతకు మేలు చేస్తుందని, ప్రజల భారం తగ్గి, వ్యాపార సౌల భ్యం పెరుగుతుందన్నారు. ఇది ఒక ధైర్య వంత మైన నిర్ణయం అని అన్నారు. చిన్న వ్యాపారాలు బలపడతాయని, 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి తోడ్పడుతుందని తెలిపారు. మోదీ ప్రసంగాన్ని 'జీఎస్టీలో చారిత్రాత్మక సంస్కరణ'గా పేర్కొన్నా రు. మధ్యతరగతి, తక్కువ ఆదాయ వర్గాల వారికి ఖర్చు తగ్గి, పొదుపు పెరుగుతుందన్నారు. దీనిని 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' (పొదుపు పండుగ)గా వర్ణించారు. మోదీ నోక్ట్ జెన్ జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను మార్చే దిశలో ఉన్నాయని అన్నారు. చాలా వస్తువులను తక్కువ పన్ను స్లాబ్‌ల్లో ఉంచడం లేదా పూర్తిగా జీఎస్టీ లేకుండా చేయడం వల్ల చిన్న వ్యాపారులకు కూడా ప్రయోజనం కలుగు తుందని చెప్పారు. ఈ జీఎస్టీ సంస్కరణలు 'చరిత్రాత్మకమైనవి, తదుపరి



తరం సంస్కరణలు' అని అన్నారు. ఇవి మోదీ నాయకత్వంలోని ఆర్థిక సంస్కరణలలో ఒక ప్రధాన మైలురాయి అని వ్యాఖ్యానించారు. ఈ సంస్కరణల వల్ల 'ప్రతి ఒక్కరికీ లాభం కలుగుతుంది కుటుంబాలు, వ్యాపా రులు, అందరికీ, మేలు జరుగుతుందన్నారు.

## 25న వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 25వ తేదీన ముత్తుకూరు మండల కేంద్రం శ్రామిక భవనంలో 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం నాలుగవ మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాధయ్య మంగళవారం తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘానికి ముత్తుకూరు మండలం నూతన కమిటీ ఏర్పాటు చేస్తామని ఆయన తెలియజేశారు. అదేవిధంగా అనేక అంశాల పైన చర్చ కొనసాగుతుందని జిల్లా ఉపాధ్యక్షుడు పేర్కొన్నారు. మండలంలోని వ్యవసాయ కార్మికులు భారీ సంఖ్యలో హాజరై సమస్యలు తెలియపరచాలని కోరారు.

### ఎన్టీఆర్ సృజల స్రవంతి పథకంపై..

# అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అమరావతిలో జరుగుతున్న శీతాకాలం సమావేశాలలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మెట్ట ప్రాంత సమస్యలపై గళం విప్పారు. సోమవారం అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. అధ్యక్ష స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పూర్తయినప్పటికీ, నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి నియోజకవర్గంలో త్రాగు నీటికి ప్రజలు కటకట లాడుతున్నారు. 2018లో క్లోరిన్ బారి నుండి ప్రజలను రక్షిం చాలని మంత్రి నారా లోకేష్‌బాబు వినూత్నంగా మదర్ ప్లాంట్ ఏర్పాటు చేసి దానిద్వారా మండలంలోని ప్రతి గ్రామానికి మినరల్ వాటర్ అందించాలన్న సంకల్పంతో సృజల స్రవంతిని ఏర్పాటు చేశారన్నారు. నెల్లూరు జిల్లాకు మొత్తం 16మదర్ ప్లాంట్లు మంజూరు కాగా అందులో 8 మదర్ ప్లాంట్లు ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు మంజూరయ్యాయి అన్నారు. చివరి దశలో ఆ ప్లాంట్లు ఆగిపోయా యని తెలిపారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం ఆ పథకాన్ని గాలికి వదిలేసిందని, 2024లో తిరిగి మన ప్రభుత్వం ఏర్పడిన ఆ పథకం నిరుపయోగంగా ఉందన్నారు. ఎనిమిది కోట్ల రూపాయలు మంజూరు చేస్తే ప్రజలకు మినరల్ వాటర్ అందించవచ్చుని సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఇది శాశ్వత పరిష్కారం కానప్పటికీ, ప్రస్తుతం మన ముందు ఉన్న సమస్య పరిష్కారానికి మార్గమని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇంటింటికి కొలాయి పథకానికి శ్రీకారం చుట్టారని, అది శాశ్వత పరిష్కారమైన ప్పటికీ, ఆ పథకం ఆచరణలోకి వచ్చేసరికి సమయం పడుతున్నందున, యుద్ధ ప్రాతిపదికన సృజన స్రవంతి పథకాన్ని పునరుద్ధించాలని కోరారు.

# అర్హులైన వారికి టిడ్కో గృహాలు : కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక కొండ్లపూడి ప్రాంతంలోని టిడ్కో గృహాల ప్రాంగణం, హౌసింగ్ లేఅవుట్ ప్రాంతాలను మంగళవారం పరిశీలించారు. టిడ్కో గృహాలలో నివాసం ఉంటున్న లబ్ధిదారుల సంఖ్య, లేఅవుట్ ప్రాంతంలో కేటాయించిన ప్లాట్లు, నిర్మించిన గృహాలు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అర్హులైన లబ్ధిదారులందరికీ టిడ్కో గృహాలను అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లేఔట్ ప్రాంతంలో తాగునీరు, రోడ్లు, విద్యుత్ వీధి దీపాలు, పచ్చదనం, మొక్కల పెంపకం, రవాణా సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలను కల్పించి ప్రజలకు ఏలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్‌రావు, ఈఈ అనిల్ కుమార్, హౌసింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంప్

**బోగోలు, మేజర్‌న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా మత్స్యకార గ్రామాలలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించిన భారతీయ జనతా పార్టీ నాయకులు. బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీలో సచివాలయం మంగళారం బిజెపి మండల అధ్యక్షులు వీరాల శ్రీనివాస్ యాదవ్ సేవాపక్షోత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నెల్లూరు ప్రముఖ వైద్యశాల జై భారతి హాస్పటల్ వైద్య బృందం సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను అందుకున్నారు. ఈ వైద్యశాలలో పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాలాద్రి, జిల్లా ట్రెజరర్, మండల ఇన్‌చార్జ్ సివిసి సత్యం, సేవా పక్షోత్సవ కో కన్వీనర్ మామిడి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు నూకసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, గూపి కృష్ణ యాదవ్,



పసుపులేటి సూర్య, కొండూరు పోలయ్య, మహిళా అధ్యక్షురాలు నూకసాని రాజ్యలక్ష్మి, గోవిందరాజు, సముద్రాల వెంకటేశ్వర్లు, అంకయ్య, కొండూరి పార్వతమ్మ, మారు బోయిన శ్రీనివాసులు, ఎల్లంగారి మోహన్, సుధాకర్, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అందరూ కలిసి పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాల గురించి కార్యదర్శులకు అవగాహన



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ వారి సూచనల మేరకు స్వర్ణాంధ్ర విజన్‌ఏ 2047లో భాగంగా జీరో పావర్టీ పి4 శిక్షణ కార్యక్రమాన్ని వార్డు సచివాలయ కార్యదర్శులకు కస్తూర్బా కళాక్షేత్రంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలకు ఉన్నత స్థాయి కల్పించేందుకు ఉన్నత వర్గాలను భాగస్వామ్యం చేస్తూ పి 4 కార్యక్రమాన్ని రూపొందించింది అని తెలిపారు. పి4 కార్యక్రమంలో భాగంగా వి.ఆర్ మున్సిపల్ హై స్కూల్లో ఇద్దరు వీధి పిల్లలను నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో దత్తత తీసుకొని వారిని స్కూల్లో చేర్చడం వల్ల స్కూల్ వాతావరణంలో విద్యార్థులుగా వారు సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. అనంతరం పి4 కార్యక్రమంలో అమలులో భాగంగా మార్గదర్శి బంగారు కుటుంబాల దత్తత గురించి సచివాలయ కార్యదర్శులకు సమావేశంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జి.మాధురి, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఎంపీడీవో శైలేంద్ర కుమార్, ఏఎస్ఓ లక్ష్మీ కుమారి, నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గాల సివిఏపి టీమ్ సభ్యులు, 166 సచివాలయ సిబ్బంది 1000 మంది పాల్గొన్నారు.

## త్రిపురాంబికా దేవి.. సకల ఐశ్వర్యాల ప్రదాయిని



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని జొన్నవాడ క్షేత్రంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం నందు శ్రీ దేవి శరన్నవరాత్రులు సందర్భంగా మంగళవారం రోజు కామాక్షితాయి దేవి, త్రిపురాంబికా దేవిగా అలంకరించబడింది. ఉదయం పుణ్యాహవాచనం, కలశ పూజలు, రాత్రి సామూహిక కుంకుమార్చన, మహా నవావరణ పూజ నిర్వహించారు. శ్రీ దేవిశరన్నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తుల సౌకర్యార్థం దర్శన క్యూలైన్లు, త్రాగునీరు, అన్నప్రసాద వితరణ, శానిటేషన్ నిర్వహణ చేశారు. త్రిపురాంబికా దేవిని బాలాత్రిపుర సుందరి అని కూడా అంటారు. ఈరోజు అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కామాక్షితాయి త్రిపురాంబికా దేవి అలంకరణలో అశేష భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలు సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

## స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని సచివాలయం-3 పరిధిలో మంగళవారం వైద్య, ఆరోగ్య సిబ్బందితో కలిసి, మహిళల సంపూర్ణ ఆరోగ్యం కొరకు 'స్వస్త్ నారి-సశక్తపరివార్ అభియాన్' (ఆరోగ్యవంతమైనమహిళ- శక్తి వంతమైన కుటుంబం) ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. అనంతరం వైద్యాధికారి మురళీధర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో జరుగుతున్న వైద్య శిబిరాలు వలన మహిళల్లో వివిధ రకాలైన వ్యాధుల గురించి అవగాహన కల్పించి, వైద్య చికిత్సలు చేయటం జరుగుతుందని, వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సక్కుబాయి హెచ్ఈ వెంకటసుబ్బయ్య సూపర్వైజర్ వెంకటరెడ్డి లీలమ్మ ఎంఎల్‌హెచ్‌పి సునీత జానకి ఉషా విజయలక్ష్మి ఏఎన్ఎంలు షాకీరా సునీత మానస విజయశ్రీ విజయమ్మలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా తకార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, ఎఫ్‌డిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తూనికలు కొలతల అధికారుల తనిఖీలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలో మంగళవారం తూనికల కొలతల అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాలలో తనిఖీ నిర్వహించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా తూనికల కొలతల అధికారి మోహిసిన్ మాట్లాడుతూ.. ఎవరైనా జీఎస్టీ కొత్త రేట్లు ప్రకారం అమ్మకాలు కొనసాగించాలని పాత ధరలకు విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే కాటా ఉన్న ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్కరూ కాటా ముద్ర వేయించుకోవాలని ముద్ర వేయించుకుంటే అధికారులు స్టీల్ వేస్తారని అప్పుడు తూనికలలో మోసాలు జరగవని వినియోగదారులకు మేలు జరుగుతుందన్నారు. వినియోగదారులను మోసగించినట్లయితే జరిమానా విధిస్తామని తెలిపారు. ప్రతి దుకాణదారుడు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ వ్యాపారం కొనసాగించాలన్నారు. అలాగే చికెన్ షాపులు కూరగాయల షాపు యజమానులు కూడా కాటాలకు లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. తూనికలలో మోసం చేస్తే భారీ మొత్తంలో పెనాల్టీలు విధిస్తామన్నారు లీగల్ మెట్రో అధికారి రాకను తెలుసుకున్న దుకాణదారులు వారి షాపులను మూసివేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

# చంద్రబాబు మోసాలకు బ్రాండ్ అంబాసిడర్

### జగన్‌మాట శాసనం-బాబుమాట నీటిమీదబుడగ : మాజీ మంత్రి 'కాకాణి' ధ్వజం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మోసాలకు బ్రాండ్ అంబాజిడర్ అని, వైసిపినేత జగన్ మాట శిలాశాసనమని, చంద్రబాబు మాట నీటిమీద బుడగలాంటిదని రాష్ట్ర మాజీ వ్యవసాయశాఖా మంత్రి, నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలుగుదేశం పాలన, టిడిపి నేతలపై తీవ్రస్థాయిలో విమర్శలతో ధ్వజమెత్తారు. మంగళవారం సాయంత్రం ఆత్మకూరు శివార్లలోని శ్రీధర్‌గార్డెన్స్ కళ్యాణ మండపంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గస్థాయి వైసిపి నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి, బాబుష్యూరిటి- మోసంగ్యారెంటీ సమావేశంలో కాకాణి అతిథిగా పాల్గొని ప్రసం గించారు. ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి ఆద్వర్యంలో జరిగిన ఈసమావేశంలో కాకాణి మాట్లాడుతూ.. చంద్రబాబు అబద్దపుహామీలు, మోసపు మాటలతో అన్నివర్గాల ప్రజలను మభ్యపెట్టి అధికారం పొందారని, సూపర్‌సిక్స్ హామీలు సూపర్‌ఫ్లాప్ ఆయన విమర్శించారు. తల్లికివందనం అని ఏడాదిఎగ్గొట్టి అరాకొరాగా ఇచ్చారని, పలువురు తమకు ఖాతాల్లో నగదుజమకాలేదని వాపోతున్నారని, గ్యాస్ సిలిండర్లకు నగదు అన్నారని, తీరాచూస్తే వారంతా తమకు జమకా లేదంటూ లబోదిబోమంటున్నారని, ఆడబిడ్డనిధి అంటూ ఆమాటే మరిచారని, బస్సుల సంఖ్యపెంచకుండా ఉచిత ప్రయాణమంటే వారు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈవిధంగా మహిళలను మోసంచేశారని, అన్నదాత సుఖీభవ అంటూ రైతులను కుదించి ఏడాదితరువాత అరాకొరగా నగదు జమచేశారని, ఈవిధంగా రైతులను మోసం చేశారని, నిరుద్యోగభృతి అచి హామీ ఇచ్చి అమలుచేయకుండా వారిని మోసం చేశారని, చంద్రబాబుకు విలువలు, విశ్వసనీయత లేదని, నోరుతెరిస్తే అబద్దాలేనని కాకాణి తీవ్రంగా విమర్శిలు గుప్పించారు. తమనేత జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాలకు మరే రాష్ట్రంలోలేని విధంగా సంక్షమపథకాలు అమలు చేశారని, అభివృద్ధి సాధించారని, 17మెడికల్ కాలేజిలు సాధించారని, చేతలనేత జగన్ అని, మాటలనేత చంద్రబాబు అని ఆయన విమర్శించారు. వైసిపి నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ అక్రమంగా అరెస్టులు చేస్తూ వేధిస్తున్నారని, తనపై 14కేసులు పెట్టారని, మాజీ మంత్రి నల్లపురెడ్డిప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిని ధ్వంసంచేసినవారిపై ఎలాంటి చర్యలు లేవని, ప్రజలు అన్నింటినీ అర్ధంచేసుకుంటున్నారని, జగన్ పాలన, అమలుచేసిన పథకాలను గుర్తిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి రావడం ఖాయమని, అక్రమకేసులు, అక్రమఅరెస్టులు అన్నింటిపై వదలబోమని కాకాణి వెల్లడించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని, పార్టీపట్ల విధేయతగా చురుగ్గా ఉండాలని, ఇక్కడ మేకపాటి విక్రమ్‌రెడ్డిని గెలిపించాలని గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.

**కార్యకర్తల అభిమానం మరువజాలను : మేకపాటి**

ఆత్మకూరు నియోజకవర్గంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతిథులు చూపుతున్న అభిమానాన్ని మరువజాలనని, గత ఎన్నికల్లో మన ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమకార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళలేకపోయామని, రానున్న రోజుల్లో పరిస్థితి వేరేగా ఉంటుందని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. జగన్మోహన్‌రెడ్డి కూడా భవిష్యత్తులో కార్యకర్తలకే ప్రాధాన్యత అని ప్రకటించారని ఆయన తెలిపారు. ఇక్కడ ఎమ్మెల్యే, మంత్రి ఇటీవల చేసిన విమర్శలు అర్ధరహితమని, ఆనాడు జిల్లాలో ఎవరూ ముందుకు రాకున్నా తన తండ్రి మేకపాటి రాజమోహన్‌రెడ్డి ముందుకొచ్చి 25ఎకరాల భూమిని ఇచ్చి నవోదయ విద్యాలయం స్థాపించారని, అందుకు తాము ప్రతిఫలంగా పొలం పొందామని మంత్రిచేసిన విమర్శఅర్ధరహితమని, ఒక్కసెంటు అయినా



తీసుకుని ఉంటే రుజువు చేయాలని ఆయన సవాల్ విసిరారు. సోమశిల హై లెవల్‌కెనాల్ తన తండ్రి రాజమోహన్‌రెడ్డి ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దృష్టికి మూడు దపాలు తీసుకెళ్ళగా ఆయన ప్రకటించారని, కానీ హైలెవల్‌కెనాల్ తాను సాధించానని మంత్రి పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అవినీతి అధికంగా సాగుతుందన్నారు. ఇసుకదందా, మట్టిదందాలు అధికంగా కొనసాగుతున్నాయని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు ఈవిషయాలను, జగన్‌పాలన, అమలుచేసిన పథకాలను గురించి ప్రజలకు బాగా వివరించాలని విక్రమ్‌రెడ్డి కోరారు. మాజీ జెడ్పి చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి తెలుగుదేశం పాలనా వైఫల్యాలను, అమలుకాని హామీలను విమర్శించారు. భవిష్యత్తు వైసిపిదేనని, తెలుగుదేశం మోసాలను ప్రజలు బాగా గుర్తించారని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ వైసిపి పరిశీలకులు పేర్నాటి కోటేశ్వర రెడ్డి, వైసిపి మహిళావిబాగం జోనల్ అధ్యక్షురాలు మొయిళ్ళ గౌరి, వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, అనంతసాగరం మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ, మర్రిపాడు మండల వైసిపినేత గంగవరపు శ్రీనివాసులునాయుడు, చేజర్ల జెడ్పిటిసి మెంబర్ పీర్లపార్ధసారధి తదితరులు ప్రసంగించారు. బాబుష్యూరిటి-మోసం గ్యారెంటీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, బాలినేని సుధాకర్‌రెడ్డి, నోటి వినయ్ కుమార్‌రెడ్డి, పులిమి రమేష్‌రెడ్డి, షేక్ కరిముల్లా, నందా ఓబులేసు, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, రావుల లక్ష్మి, పెమ్మసాని లక్ష్మిప్రసన్న, బోయళ్ళ పద్మజారెడ్డి, చెన్ను వెంకటేశ్వర్లురెడ్డి, చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డి, బిజివేముల పిచ్చిరెడ్డి, సంధాని, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు

**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల కాలంలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి మీద అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులు గురి చేస్తున్న నేపథ్యంలో కావల్లోనివాసానికి మంగళవారం అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాజీ ఎమ్మెల్యే నివాసానికి రావడం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కావలి నియోజకవర్గం వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గంలో కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని కూటమి ప్రభుత్వం అభివృద్ధిని మరిచి అక్రమ కేసులు మీద దృష్టి పెట్టడం సరైన పద్ధతి కాదని వారు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పై అక్రమంగా అత్యాయత్నం పెట్టడం మరి ఈ కేసులు ఎటువంటి సంబంధం లేని రాంరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని, బెంగళూరులో వారి కుటుంబాలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేయడం చాలా దారులమని ఇటువంటి చర్యలు ప్రజలు సహించరని తెలిపారు. ఇటువంటి కక్షపూరితమైన రాజకీయాలు అక్రమ కేసులు



బనాయించడం, ఈ ప్రభుత్వానికే సరిపోతుందని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ప్రజా ఆగ్రహానికి గురవుతారని వారు తెలిపారు. అంతేకాకుండా కక్షపూరితమైన నిర్ణయాలు, కార్యక్రమాలు చేయకుండా కావలిని అభివృద్ధి పరచి ప్రజల మన్ననలు పొందాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి కావలి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పన్నుల లక్ష్యాలను పూర్తి చేయండి : కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం రెవెన్యూ సిబ్బందితో మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ సిబ్బందిని ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ.. అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను, పనులను అంకితభావంతో నిర్దేశించిన సమయంలో లోపల పూర్తి చేయాలని తెలియజేశారు. డబుల్ ఎంట్రీ, నాట్ ట్రేస్డ్, రోడ్డు వైడనింగ్ అసెస్మెంట్ లకు సంబంధించి లిస్టును పూర్తిస్థాయిలో సిబ్బంది పర్యవేక్షించి, వెరిఫై చేసి కార్యాలయమునకు సమర్పించవలసినదిగా ఆదేశించారు. నిర్దేశించిన ఆస్తి పన్ను, కొళాయి బకాయి పన్నుల లక్ష్యాలను పూర్తిచేయాలని, అలా పూర్తి చేయని సంబంధిత కార్యదర్శులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే సచివాలయ పరిధిలోని ప్రతి ఇల్లు, ఖాళీ స్థలం టాక్స్ పరిధిలోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని, అలా కాక ఫీల్డ్ విజిట్ నందు టాక్స్ పరిధిలోకి రాని భవనాలను గుర్తించిన ఎడల సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్ఓ వాసు బాబు, రెవెన్యూ ఆఫీసర్లు సమద్, శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయ పరిపాలన కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జ్వాలాముఖి అమ్మవారి నవరాత్రుల కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఉత్తరబలిజవీధిలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ జ్వాలాముఖిఅమ్మవారి ఆలయంలో సోమవారం శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండవరోజు మంగళవారం ఉదయం 6గంటలకే మంగళవాయిద్యాలతో తోరబం ధన, గణపతిపూజా, పుణ్యాహవచనం, అఖండదీపారాధన, జ్వాలాముఖిఅమ్మవారి మంగళస్నానం, విశేష అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవిఖడ్గమాలవిశేషపూజలు, మహిళలతో పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. తొలిరోజు సాయంత్రం అమ్మవారిని శ్రీబాలత్రిపుర సుందరీదేవి అలంకారంతో అలంకరించి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా భోగోజి శ్రీనివాసాచారి-రమాదేవి, ఏకాబత్తుల రాకేష్-లక్ష్మి, భోగోజి బ్రహ్మాచారి-లక్ష్మి, కొత్తపల్లి ప్రసాదాచారి-సుమలత, కంచర్ల మస్తానయ్య-లక్ష్మిప్రసన్న, కొలగాని ఆనంద్-సునీత, భోగోజి సురేష్-లక్ష్మి, భీమవరపు మల్లికార్జున-రమ్యలు వ్యవహరించారు. ఆలయ ప్రధానఅర్చకులు పి.శివకుమార్‌శరమ్మ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించగా భక్తులు అధికంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

### శ్రీ భవాని రూపంలో భువనేశ్వరి దేవి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మూలాపేటలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి, భువనేశ్వరి అమ్మవారు శ్రీ భవాని అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అద్భుతమైన అలంకారాన్ని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. సాయంత్రం 7 గంటల సమయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. ఈరోజు పూజ కార్యక్రమాలకు యనమలమంద శ్రీనివాసులు, లక్ష్మి, విఘ్నేష్ లు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

# దొంగతనాలు గంజాయి అమ్మకాలపై అవగాహన



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** మనకెందుకులే ఎవరు ఎలా పోతే... అన్న విధంగా సమాజంలో ఎవరి దారిలో వారు ఉన్న తరుణంలో.. స్థానిక పడారుపల్లి ఆర్డిటి కాలనీ లోని కొంతమంది యువత దొంగతనాలకు మత్తుమందులకు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నా నేపథ్యంలో యువతకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో స్థానికంగా ఉన్న యువత కమిటీగా ఏర్పడి ఈ యొక్క దొంగతనాలు, గాంజా మత్తు కు బానిసలు కాకుండా ఉండుటకు అవగాహన బోర్డులు ఏర్పాటు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.వేణు, 24వ డివిజన్ కార్పొరేటర్ అరవ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ వేణు మాట్లాడుతూ.. ఆర్డిటి కాలనీలోని యువత ఒక కమిటీగా ఏర్పడి యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం అభినందించదగ్గ విషయమని ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కాలనీలోనీ కొంతమంది యువత దొంగతనాలకు, గంజాయి వినియోగం, గంజాయి అమ్మకాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అటువంటి వారికి అవగాహన కల్పిస్తూ అవగాహన బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాలనీలోని కొంతమంది యువత ఈ యొక్క చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని అదేవిధంగా ఈ ప్రాంతంలో బెల్ట్ షాపు నిర్వహణ, గంజాయి అమ్మకాలు ఎవరైనా చేపట్టిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. ఇక్కడ ఉన్న యువత, మహిళలు చెడు వ్యసనాలకు, చెడుదారులకు ఆసక్తులు కాకుండా మంచి నడవడికతో మంచిదారులు ఎన్నుకోవాలని తద్వారా తమ ప్రాంతానికి మంచి పేరు గుర్తింపు వస్తుందని సూచించారు. అంతేకాకుండా తమ ప్రాంతంలో ఎవరైనా బయట వ్యక్తులు వచ్చినట్లు, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే తమ కాలనీ కమిటీ వారికి గాని, స్థానిక నాయకులు గానీ 112 కానీ పోలీస్ స్టేషన్ గాని ఫోన్ ద్వారా సమాచారం అందించాలని ఈ సందర్భంగా స్థానిక ప్రజలను సీఐ కోరారు. అనంతరం డివిజన్ కార్పొరేటర్ అరవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. తమ డివిజన్ పరిధి అయినటువంటి ఈ యొక్క ఆర్డిటి కాలనీలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు ఎవరు నిర్వహించిన ఉపేక్షించే లేదని అట్టి వారిపై చర్యలు తప్పవని తెలియజేశారు. అదేవిధంగా కాలనీలోని యువత చెడు మార్గాలు ఎంచుకోకుండా మంచి నడవడికతో ఉండాలని తమ ప్రాంతం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి కాలనీ కమిటీ అధ్యక్షులు ఏ.పెంచలయ్య, సెక్రెటరీ లోకనాథం, మక్షేంద్ర, కె.పెంచలయ్య, కే.శివ, మణికంఠ, వరదరాజులు, మురళి, రాక్ మణి, కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర విజన్ యాక్షన్ ప్లాన్ పై శిక్షణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం ప్రజా పరిషత్ సమావేశ మందిరం నందు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పీ-4 సర్వే పై పీ-4 జి ఎస్ డబ్ల్యూ ఎస్ యాప్ గురించి శిక్షణ కార్యక్రమం జరిగింది. శిక్షణకు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, విద్యా సహాయకులు, వ్యవసాయ శాఖ సహాయకులు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, మత్స్య, ఇంజనీరింగ్ విభాగాల సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమం గురించి ఎంపీడీవో నాగమణి, తాసిల్దార్ స్వప్న శిక్షణ కల్పించారు. యాప్ డౌన్లోడ్ చేయుట అదే విధంగా ఉపయోగించే విధానం పైన అవగాహన కల్పించి బంగారు కుటుంబంలో కావాల్సిన అవసరం గుర్తించి యాప్‌లో నమోదు చేయుట మొదలగు అంశాలను పూర్తిచేసే విధంగా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ బందోబస్తు మధ్య సర్వే..

## ముగిసిన వివాదం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా వనిపెంట వెంకట సుబ్బారెడ్డి కొనుగోలు చేసిన 50సెంట్లు భూమికి దిగువ బాగాన ఉన్న రావూరి రమణారెడ్డి మధ్య నెలకొన్న సర్వే వివాదంపై మంగళవారం రెవెన్యూ, పోలీస్ అధికారులు గ్రామ పెద్దలతో కలిసి సర్వే చేయించారు. సుబ్బారెడ్డి తాను కొనుగోలు చేసిన డాక్యుమెంట్స్ రమణారెడ్డి కొనుగోలు చేసిన డాక్యుమెంట్లను పరిశీలించిన మండల సర్వేయర్, ఆర్ఐలు రికార్డులు ప్రకారం కొలతలు వేశారు. మొట్టమొదటి నుండి సుబ్బారెడ్డి వాదిస్తున్న విధంగా వారికి రహదారి సౌకర్యం లేదు అని రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. దాంతో ఇరువురి మధ్య కొద్దిసేపు రహదారి విషయమై వాదోపవాదాలు జరిగాయి. గ్రామ పెద్దలు రెవెన్యూ అధికారులు ఇరువురిని శాంతింపజేసి దిగువ భాగాన ఉన్న రమణారెడ్డి సుజాతనగర్ కాలనీ వైపు తన స్థలంలో పది అడుగుల రహదారి సౌకర్యం కల్పిస్తానని ఒప్పందం చేసుకున్నారు. దాంతో సుబ్బారెడ్డిపై భాగాన తాను కూడా 15 అడుగులు రహదారి సౌకర్యం కల్పిస్తానని దాంతో పాటుగా రమణారెడ్డి వదిలిపెట్టిన 10 అడుగుల రహదారికి సుబ్బారెడ్డి మరో ఐదు అడుగులు కలిపి 15 అడుగులు వదిలిరహదారిని మెయిన్ రోడ్ నుండి ఒకే రహదారి ఉండే విధంగా చేశారు. ఈ రహదారిపై రాకపోకలకు ఇరువురు ఎలాంటి భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా ఒప్పందంచేసుకున్నారు. దీంతో ఇరువురు సమస్య పరిష్కరించుకున్నారు. దారి వివాదం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఇమ్రాన్, సర్వేయర్ రవి, విలేజ్ సర్వే శశి, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అర్ధరాత్రి ఇంటిపై దౌర్జన్యం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు బంగ్లా సెంటర్లోని షేక్ హాబీ మున్నిషా నివాసం ఉంటున్న ఇంటిపై సోమవారం అర్ధరాత్రి మరోసారి గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి ఇంటిపై దాడి చేసి ఇంట్లో వస్తువులను చెల్లా చెదరు చేసి బయటపడేసి తనపై దాడికి పాల్పడి వెంటనే ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోవాలని బెదిరించారని హాబీ మున్నిసా పేర్కొన్నారు. పోలీసులకు మంగళవారం ఉదయం ఫిర్యాదు చేశాను అన్నారు. హాబీ మున్నిసా బంగ్లా సెంటర్లో తనతల్లి నివాసం పక్కనే ఉన్న ఇంట్లో నివసిస్తుంది. సోమవారం అర్ధరాత్రి హాబీ మునిషా భర్త ఖాదర్ బాషా ప్రోద్బలంతో 20మంది గుర్తుతెలియని వ్యక్తులు మరోసారి వచ్చి దౌర్జన్యం చేశారని హాబీ మునిషా పేర్కొన్నారు. అర్ధరాత్రి పెద్ద సంఖ్యలో ఇంటి లోపలకి జనాలు రావడంతో పోలీసులకు డయల్ చేయడంతో స్థానిక బీట్ పోలీసులు వచ్చి దౌర్జన్యం చేసేందుకు వచ్చిన వారిని అదుపులోకి తీసుకున్నారన్నారు. రాత్రి వేళలో గస్తీ చేస్తున్న పోలీసులు సమయానికి చేరుకోకపోతే తనకు ప్రాణాపాయం కలిగేదని హాబి మునిషా పేర్కొన్నారు. తాను ఒక్కదాన్నే ఒంటరిగా నివసిస్తున్నానని తెలుసుకొని పదే పదే కొంతమంది వ్యక్తులు దౌర్జన్యానికి దిగుతూ తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. తన ఇంటిపైకి పదే పదే దౌర్జన్యానికి పాల్పడుతున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# చెత్త నుండి సంపద పొందవచ్చు : కమిషనర్




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నెల్లూరు కార్పొరేషన్, బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, ఎమినిటీస్ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రీలకు ఒకరోజు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా తరగతులను మంగళవారం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి ద్వారా నియమించబడిన నాలెడ్జ్ పార్ట్నర్స్ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘాలలో ఎంతో కీలకమైనదని, వీటి గురించి క్షుణ్ణంగా తెలుసుకుని ఆచరిస్తే చెత్త నుండి సంపద పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు నిబద్ధతతో శిక్షణ పొంది అన్ని విషయాలపై అవగాహన పెంచుకునేలా అభ్యసించాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ నెల్లూరును తీర్చిదిద్దాలంటే అందరూ చెత్తను వేరుచేసి మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది వచ్చినప్పుడు వారికి అందించాలని, స్వచ్ఛత విషయంలో అందరూ బాధ్యత వహిస్తే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ నెల్లూరును సాధించగలమన్నారు. ఈ వన్డే ట్రైనింగ్ ప్రోగ్రాం సందర్భంగా వార్డ్ లెవెల్ ఆఫీసర్స్ కు ఘన వ్యర్థాల నిర్వహణ, తడి, పొడి, హానికర, ప్లాస్టిక్ వేస్ట్, ఈ వేస్ట్ నిర్వహణ గురించి డీటెయిల్స్‌గా అవగాహన కల్పించి వార్డులో ఏ విధంగా నిర్వహించాలన్న అంశాలపై శిక్షణ అందించారు. బల్క్ వేస్ట్ జనరేటర్స్, వేస్ట్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, ఎంఎస్‌డబ్ల్యు రూల్స్ 2016 తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యుఐఎల్ఎస్‌జి నుండి రాజేష్, శాయి కృష్ణ, పిఎంయు టీం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా డాక్టర్ శ్రీనివాస్, రమాదేవిలు పాల్గొని శిక్షణ ఇచ్చారు.

# వీఎస్‌యూ విద్యార్థి సంక్షేమ డీన్‌గా డాక్టర్ ఆర్.ప్రభాకర్



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్శిటీలో విద్యార్థి సంక్షేమ డీన్‌గా ఇంగ్లీష్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.ప్రభాకర్ నియమితులయ్యారు. వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ కాగా, అధ్యాపకులు, అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

